


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :32 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 7 అక్టోబర్ 2024 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE :32 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 7 OCTOBER 2024 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా? పోలీసులు ఉన్నారా?

- పుంగనూరు బాలిక కిడ్నాప్, హత్య పై మాజీ మంత్రి రోజా దిగ్భ్రాంతి
- పోలీసులను రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడానికి, తప్పుడు కేసులు పెట్టడానికి ఉపయోగిస్తున్నారు
- మహిళల, పసిబిడ్డ ల భద్రత కోసం ఎవరూ లేరు
- ప్రభుత్వం ఫైల్స్ కి ఇచ్చిన విలువ ఆడబిడ్డలకు ఇవ్వదా?
- ముచ్చుమర్రి ఘటన లోనూ న్యాయం చేయని ప్రభుత్వం అవసరమా
- లోకేష్ నియోజకవర్గంలో 24 గంటల్లో ముగ్గురు మహిళలపై అత్యాచారం జరిగిందంటే పాలించే అర్హత వీళ్ళకు ఉందా?



పెన్ పవర్ డెస్క్: సీఎం చంద్రబాబు నాయుడు సొంత జిల్లాలో ఒక బాలిక కిడ్నాప్,హత్య కు గురైతే పోలీసులు పట్టించుకోలేదని మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. ఈ విషయమై రోజా ఆదివారం మీడియాతో మాట్లాడారు.'చిన్నారి హత్య ఘటన విని గుండె తరుక్కుపోతోంది. ఈ కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.
ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్న పిల్లల్ని స్కూళ్లకు పంపించాలంటేనే ఆడపిల్లలు తల్లిదండ్రులు భయపడే పరిస్థితి ఉంది. బాలిక 29వ తేది కిడ్నాప్ అయితే 4రోజుల పాటు 4కిలోమీటర్ల దూరంలో పుంగనూరులో ఉన్నా పోలీసులు పట్టుకోలేకపోయారు. చంద్రబాబు, హెూం మంత్రి,డిప్యూటీ సీఎం ఏం చేస్తున్నారని ప్రభుత్వ అసమర్థత పై రోజా నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి సొంత చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో ఏడేళ్ల పాప ను కిడ్నాప్ చేసి కిరాతకం గా హత్య చేసిన ఉదంతం గుండెను పిండేస్తోంది. ఆడపిల్లలు ఉన్న తల్లితండ్రులు పిల్లలను స్కూల్ కి పంపాలంటే భయమేస్తోంది. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే రక్షణ లేకపోతే ప్రభుత్వ అసమర్థత కాదా? అని ప్రశ్నించారు. గత నెల 29 న అదృశ్యమైన పాప నాలుగు రోజులపాటు ఆ సమీప ప్రాంతాల్లో నే ఉన్నా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గుర్తించలేకపోయారు. వారం తర్వాత ఇంటికి నాలుగు కిలోమీటర్ల దూరంలోనే బాలిక శవమై కనిపించిందంటే ఈ హెూం, డిప్యూటీ, సీఎం లు ఏం చేస్తున్నట్టు? అని నిలదీశారు.
హెూంమంత్రి పక్క నియోజకవర్గం లో రాంబిల్లి లో ఒక యువతి కాపాడమని కోరినా పట్టించుకోకపోవడం తో జైలు నుంచి వచ్చి నిందితుడు చంపేశాడు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి 9 వ తేదీ పుంగనూరు కు వస్తున్నాడని తెలిసి ప్రభుత్వం, హెూం మంత్రి పరుగులు తీస్తున్నారు. ఇప్పటికైనా కక్ష సాధింపుతో దిశ చట్టాన్ని, మహిళా పోలీసులను నిర్వీర్యం చేయకుండా బలోపేతం చేయండి. మిమ్మల్ని కన్న తల్లి కూడా ఆడదే అని గుర్తు తెచ్చుకుని మహిళా రక్షణను పెంచండి. తక్షణం పుంగనూరు ఘటన నిందితులను తక్షణం అరెస్టు చేయాలని ఆర్కే రోజా డిమాండ్ చేశారు.



## బీరూట్ పై మరోసారి ఇజ్రాయెల్ దాడి..

### యుద్ధం ఆపాలని ప్రపంచవ్యాప్తంగా నిరసనలు

పెన్ పవర్ డెస్క్:ఇజ్రాయెల్ దళాలు సెంట్రల్ గాజాలోని మసీదుపై బాంబు దాడి చేశాయి. ఆదివారం (అక్టోబర్ 6) జరిగిన ఈ దాడు ల్లో 21మంది పాలస్తీనియన్లు మృతిచెం దారు. దాడులు పెరుగుతుండటంతో ఉత్తర గాజా ప్రాంతంలో పౌరులను ఖాళీ చేయిం ది సైన్యం. మరోవైపు లెబనాన్ రాజధాని బీరూట్ బాంబుల దాడి జరిగింది. ఇజ్రాయెల్ సైన్యం బీరూట్ దక్షిణ శివారు ప్రాంతాలపై కొత్తగా దాడులు చేసింది. మరోవైపు గాజాపై యుద్ధాన్ని ముగించాలని ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. పారిస్ నుంచి న్యూయార్క్ కేప్ టౌన్ వరకు పదివేల మంది ప్రజలు నిరసనల్లో పాల్గొన్నారు.

వివరాలు 2లో..




## పంజాబ్‌లో కాల్పులు.. ఇద్దరు ఆప్ నేతలకు తీవ్రగాయాలు

పెన్ పవర్ డెస్క్:పంజాబ్ లో అకలీదల్, ఆప్ నేతల మధ్య తలెత్తిన ఘర్షణ కాల్పులకు దారి తీసింది. అకాలీదళ్ కార్యకర్త జరిపిన కాల్పుల్లో ఇద్దరు ఆప్ నేతలు తీవ్రంగా గాయపడ్డారు. ఫజిల్కా జిల్లా జలాలాబాద్ పరిధిలోని మహమ్మదేవా లా గ్రామంలో శనివారం(అక్టోబర్05, 2024) శిరోమణి అకాలీదళ్(ఎస్ ఏడి) నేతలకు ఆప్ కార్యకర్తలకు మధ్య ఘర్షణ చెలరేగింది. గ్రామ పంచాయతీ ఎన్నికల క్రమంలో అకాలీదళ్ నేత వర్దేవ్ సింగ్ పై అప్ అభ్యర్థి మన్ దీప్ బ్రార్ కు మధ్య తలెత్తాయి. దీంతో వర్దేవ్ సింగ్ పై మన్ దీప్ బ్రార్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం నామినేషన్ తిరస్కరించబడుతుందని కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. వర్దేవ్ సింగ్ జరిపిన కాల్పుల్లో ఇద్దరు ఆప్ కార్యకర్తలకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.

వివరాలు 2లో..

## రేణిగుంట విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

- రెండ్రోజుల క్రితం ఈమెయిల్ ద్వారా బెదిరింపు
- తాజాగా వెలుగులోకి ఘటన
- ఈమెయిల్ ఆధారంగా నిందితుల కోసం వేట
- విమానాశ్రయంలో భద్రత కట్టుదిట్టం




పెన్ పవర్ డెస్క్: రేణిగుంట విమానాశ్రయానికి బాంబు బెదిరింపు రావడంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. రెండ్రోజుల క్రితమే ఈ ఘటన జరగ్గా తాజాగా వెలుగులోకి వచ్చింది. గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో తిరుపతి విమానాశ్రయ

వివరాలు 2లో..

## తమిళనాడు గడ్డ సిద్ధులకు, సాధు పుంగవులకు నెలవు

- సనాతన ధర్మం అంశంలో పవన్ కల్యాణ్ ఐ ఉదయనిధి స్టాలిన్
- తరచుగా తమిళనాడు అంశాలపై ట్వీట్లు చేస్తున్న పవన్ కల్యాణ్
- తాజాగా తన తండ్రి ప్రస్తావనతో ట్వీట్



పెన్ పవర్ డెస్క్:ఇటీవల సనాతన ధర్మం అంశంలో తమిళనాడు సీఎం ఉదయనిధి స్టాలిన్ తో మాటల యుద్ధం రాజుకున్న నేపథ్యంలో... ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమిళనాడుపై

వివరాలు 2లో..

## ఆ రెండు రాష్ట్రాల్లో బీజేపీకి ఓటమి ఖాయం

### ఢిల్లీలో జనతా కీ అదాలత్ హాజరైన అరవింద్ కేజ్రీవాల్ బీజేపీపై విమర్శనాస్త్రాలు



పెన్ పవర్ డెస్క్:ఢిల్లీలో ఏర్పాటు చేసిన జనతా కీ అదాలత్ బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బీజేపీపై ధ్వజమెత్తారు. హర్యానా, జమ్మూ కశ్మీర్ ఎన్నికల్లో బీజేపీకి ఓటమి తప్పదని అన్నారు. బీజేపీ ప్రజావ్యతిరేక పార్టీ అని విమర్శించారు.

వివరాలు 2లో..

## పుంగనూరులో హత్యకు గురైన చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించిన సీఎం చంద్రబాబు

- పుంగనూరులో ఏడేళ్ల బాలిక మిస్సింగ్ విషాదాంతం
- సమ్మర్ స్టోరేజ ట్యాంకులో శవమై తేలిన అస్పియా అంజుమ్
- బాలిక తండ్రికి ధైర్యం చెప్పిన చంద్రబాబు

వివరాలు 2లో..



పెన్ పవర్ డెస్క్:చిత్తూరు జిల్లా పుంగనూరులో కనిపించకుండా పోయిన ఏడేళ్ల బాలిక అస్పియా అంజుమ్ సమ్మర్ స్టోరేజి ట్యాంకులో శవమై తేలడం సంచలనం సృష్టించింది. బాలికను హత్య చేసి సమ్మర్ స్టోరేజి ట్యాంకులో

## పుంగనూరులో చిన్నారి హత్య కేసును ఛేదించిన పోలీసులు

- పుంగనూరులో బాలిక అదృశ్యం
- సమ్మర్ స్టోరేజ ట్యాంకులో శవమై తేలిన వైనం
- మూడ్రోజుల్లోనే ఛేదించిన పోలీసులు
- బాలిక తండ్రి వద్ద అప్పు తీసుకున్న మహిళే ఈ దారుణానికి పాల్పడినట్టు గుర్తింపు




పెన్ పవర్ డెస్క్:చిత్తూరు జిల్లా పుంగనూరులో ఏడేళ్ల బాలిక హత్య సంచలనం సృష్టించగా... ఎట్టకేలకు పోలీసులు ఈ కేసును ఛేదించారు. బాలిక తండ్రి మిస్సింగ్ కేసు పెట్టిన మూడు రోజుల్లోనే ఛేదించారు. రూ.3 లక్షల అప్పు ఈ హత్యకు కారణమని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు వెల్లడించారు. ఈ కేసులో రేష్మ, ఆమె తల్లి హసీనా, మైనర్ బాలుడు అఖీల్ ను అరెస్ట్ చేసినట్టు తెలిపారు. చిన్నారి బాలిక తండ్రి... రేష్మ అనే మహిళకు రూ.3 లక్షలు అప్పు ఇచ్చాడు. కొన్నాళ్ల తర్వాత అప్పు తీర్చాలని రేష్మపై ఒత్తిడి తెచ్చాడు. ఆమె ఎంతకీ అప్పు చెల్లించకపోవడంతో తిట్టడంతో పాటు బెదిరించాడు. కోర్టుకు లాగుతానని హెచ్చరించాడు. దాంతో, రేష్మ ఆ వ్యక్తిపై కక్ష పెంచుకుంది. అతడి కుమార్తెను ఇంటికి పిలిచి భోజనం పెట్టి, కొందరి సహకారంతో

వివరాలు 2లో..

## ఈ ప్రభుత్వంలో నాకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉంది

- గత ప్రభుత్వ హయాంలో తీవ్ర వేధింపులకు గురైన ముంబయి నటి జెత్వానీ
- ఏపీలో ప్రభుత్వం మారాక పరిస్థితుల్లో మార్పు
- జెత్వానీ ఫిర్యాదుతో ముగ్గురు ఐపీఎస్ లపై వేటు
- తప్పుడు కేసు వ్యవహారంలో ప్రధాన నిందితుడు కుక్కల విద్యాసాగర్ అరెస్ట్
- విజయవాడ ఇంద్రకీలాద్రిపై అమ్మవారిని దర్శించుకున్న జెత్వానీ

పెన్ పవర్ డెస్క్:ఏపీలో గత ప్రభుత్వ హయాంలో, తీవ్ర వేధింపులకు గురైన ముంబయి నటి కాదంబరి జెత్వానీ... రాష్ట్రంలో ప్రభుత్వం మారాక ఊపిరి పీల్చుకుంది. ఆమె ఫిర్యాదుతో ముగ్గురు ఐపీఎస్ అధికారులపై వేటు పడింది. తప్పుడు కేసు వ్యవహారంలో ప్రధాన నిందితుడు కుక్కల విద్యాసాగర్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, నటి జెత్వానీ తాజాగా విజయవాడ వచ్చి ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఇక్కడ నవరాత్రి ఉత్సవ స్ఫూర్తి వెల్లివిరుస్తోందని తెలిపారు.

వివరాలు 2లో..



## విశాఖ ఉక్కు ముఖ్యమా.. బీజేపీతో పొత్తు ముఖ్యమా.. తేల్చుకోండి చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్: వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ దిశగా కేంద్రం అడుగులేస్తున్న క్రమంలో స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు ఆందోళన బాట పట్టిన సంగతి తెలిసిందే. అయితే.. కేంద్రం మాత్రం తగ్గేది లేదంటూ వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు రంగం సిద్ధం చేస్తోంది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలంటూ అటు ఉద్యోగ సంఘాలు, ఇటు విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనను ఉద్దేశించి సంచలన ట్వీట్ చేశారు ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల.

వివరాలు 2లో..

## ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి



- హైదరాబాదులో చంద్రబాబు నివాసానికి వచ్చిన కిరణ్ కుమార్ రెడ్డి
- సాదర స్వాగతం పలికిన చంద్రబాబు
- ఇరువురి మధ్య అరగంట పాటు సమావేశం

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### ఏడాది యుద్ధం.. అర లక్ష ప్రాణాలు.. అంతులేని విధ్వంసం

ఓవైపు రెండున్నరేళ్లుగా జరుగుతోంది ఓ యుద్ధం.. మరో యుద్ధం ఏడాది పూర్తి చేసుకుంది.. మొదటిది రెండు దేశాల మధ్య పోరాటం.. రెండోది కేవలం ఓ ఉగ్ర సంస్థ.. ఓ చిన్న దేశం మధ్యన అస్తిత్వ సమరం.. వెనక్కు తిరిగి చూస్తే.. అర లక్ష ప్రాణాలు.. అంతులేని విధ్వంసం.. చివరకు ఓ ప్రాంతీయ యుద్ధంగా మారే ప్రమాదం.. ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేని పరిస్థితి.. ఇంకా ఎంతమంది ప్రాణాలు తీస్తుందో చెప్పలేని దుస్థితి.. 2023 అక్టోబరు 7.. ఇజ్రాయెల్.. ఓ చిన్న దేశం.. మన తెలుగు రాష్ట్రాల్లోని ఓ ఉమ్మడి జిల్లా అంతటి వైశాల్యం. కానీ.. చుట్టూ శత్రువులే. ఓ యూదు దేశంగా ముస్లిం దేశాలతో దశాబ్దాలుగా పోరాటమే.. అయితే, కొన్నేళ్లుగా కాస్త ప్రశాంతంగా ఉన్న సమయంలో నిరుడు అక్టోబరు 7న గాజా హమాస్ ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు. అప్పటినుంచి మొదలైన యుద్ధం ఏడాది పూర్తి చేసుకుంది. దీనికి ఏడాదిన్నర ముందే మొదలైంది రష్యా-ఉక్రెయిన్ యుద్ధం. ఇంకా కొనసాగుతోంది. ఇందులోనే కొన్ని వేలమంది ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ఇజ్రాయెల్-హమాస్ ఏడాది యుద్ధంలో బందీలలో బతికున్నది ఎందరో? చరిత్రలో ఎన్నడూ లేనంత దాడి ఇది. దాదాపు 1200 మందిని చంపేసి 250 మందికిపైగా ఇజ్రాయెలీలను బందీగా పట్టుకెళ్లారు. వీరిలో ఇంకా 100 మంది ఉగ్రవాదుల చెరలోనే ఉన్నారు. ఎంతమంది బతికి ఉన్నారన్నది తెలియరాలేదు. 70 మందే జీవించి ఉన్నారని అంటున్నారు. కాగా, గత ఏడాది అక్టోబరు 8 నుంచి ఇజ్రాయెల్.. చేస్తున్న దాడుల్లో గాజాలో 41 వేల మంది చనిపోయారు. ఇళ్లు నేలమట్టం కావడంతో లక్షలమంది ఒకచోట నుంచి ఒకచోటకు మారుతూ నిరాశ్రయులయ్యారు. వీరంతా శరణార్థి శిబిరాల్లోనే ఉన్నారు. ఇప్పటికిప్పుడు యుద్ధం ముగిసిందని భావించినా.. గాజా కోలుకోవడం కష్టమే అంటున్నారు. అసహనంలో ఇజ్రాయెల్ ప్రజలు.. హమాస్ కు చావుదెబ్బ ఏడాది నుంచి యుద్ధం జరుగుతుండడంతో ఇజ్రాయెల్ ప్రజలు తీవ్ర అసహనం, నైరాశ్యంలో ఉన్నారు. బందీలను విడిపించుకోలేకపోవడం, మరోవైపు హెజ్‌బొల్లాతో యుద్ధం మొదలవడం వారిని ఇబ్బందికి గురి చేస్తోంది. ఇక హెజ్‌బొల్లా, హూతీల నుంచి క్షిపణి దాడులతో చికాకు పడుతున్నారు. పైకి 61 శాతం మంది ఇజ్రాయెలీలు యుద్ధానికి మద్దతిస్తున్నా.. పర్యవసానాల పట్ల ఆందోళన చెందుతున్నారు. ప్రాంతీయ యుద్ధంగా.. హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంలో హెజ్బొల్లా, హూతీలు వీటికి మద్దతిచ్చే ఇరాన్ కూడా ప్రవేశించడంతో ఓ ప్రాంతీయ యుద్ధంగా మారింది. ఏడాది నుంచి హమాస్ కు ఇరాన్ మద్దతిస్తూనే ఉంది. నేరుగా యుద్ధంలోకి మాత్రం దిగలేదు. అయితే, తమ దేశంలోనే హమాస్ రాజకీయ విభాగం అధిపతి హనియెను హతమార్చడం, హెజ్‌బొల్లా అధినేత నస్రల్లానూ చంపడంతో ఇరాన్ యుద్ధం మొదలుపెట్టింది. ఇజ్రాయెల్ పైకి గత వారం క్షిపణులను ప్రయోగించింది. ఇది పూర్తి యుద్ధంగా మారుతుందేమోనన్న ఆందోళన ప్రపంచ దేశాలను భయపెడుతోంది. ఇక గాజాతో పాటు లెబనాన్ సరిహద్దు, ఎర్ర సముద్రం యుద్ధ క్షేత్రాలుగా మారాయి. ఇరాన్ దాడితో కూడా కలిపి చూస్తే యుద్ధం యెమెన్, ఇరాన్ ల దాకా పాకింది. ఇజ్రాయెల్ కు అమెరికా, బ్రిటన్ మద్దతు పలకగా.. ఇరాన్ కు చైనా, రష్యా అండగా ఉన్నాయి. ఇజ్రాయెల్ కు అమెరికా, ఇరాన్ కు రష్యా ఆయుధాలను సమకూరుస్తామని హామీ ఇచ్చాయి.

# తమిళనాడు గడ్డ సిద్ధులకు, సాధు పుంగవులకు నెలవు

- మొదటి పేజీ తరువాయి
ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ఇటీవల అన్నాడీఎంకే వ్యవస్థాపక దినోత్సవానికి ముందుస్తుగా శుభాకాంక్షలు తెలిపిన పవన్... తాజాగా ఓ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ లో తన తండ్రి ప్రస్తావన కూడా తీసుకువచ్చారు.
"తమిళనాడు గడ్డ సిద్ధులకు, సాధు పుంగవులకు నెలవు. దివంగతులైన మా నాన్న గారు స్వామి రామకృష్ణ పరమహంస, శారదా మాత, స్వామి వివేకానందలను ఎంతగానో ఆరాధించేవారు. ఆయన అప్పట్లోనే రాంచీ వెళ్లి క్రియా యోగ దీక్ష చేపట్టారు. అంతేకాదు, మాకందరికీ కూడా ఆ క్రియా యోగను పరిచయం చేశారు. 80వ దశకం చివర్లో, 90వ దశకం ఆరంభంలో మా నాన్న చెన్నైలోని శాంథోమ్ వెళ్లి మహావతార్ బాబాజీ ఆశ్రమాన్ని సందర్శించారు. ఆయన తరచుగా తిరువణ్ణామలై వెళ్లి యోగి రామ్ సూరత్ కుమార్ సేవలో పాల్గొనేవారు. సంస్కృతి, భక్తి సంప్రదాయాల పరంగా తమిళనాడు నిజంగా పుణ్యభూమి అని చెప్పాలి. తమిళనాడు ఎంతోమంది సిద్ధులు, సాధువుల ఆశీస్సులతో పునీతమైంది" అని పవన్ కళ్యాణ్ వివరించారు.

## పుంగనూరులో హత్యకు గురైన చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి
పడవేసినట్టు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో, బాలిక కుటుంబ సభ్యులను సీఎం చంద్రబాబు ఫోన్ ద్వారా పరామర్శించారు.
బాలిక నివాసానికి మంత్రులు అనిత, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఫరూక్ వెళ్లారు. తీవ్ర విషాదంలో ఉన్న చిన్నారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారు సీఎం చంద్రబాబుతో చిన్నారి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా మాట్లాడించారు. ఈ సందర్భంగా చంద్రబాబు చిన్నారి తండ్రికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కాగా, చిన్నారి హత్య కేసుపై హోంమంత్రి అనిత స్పందిస్తూ... ఈ వ్యవహారంలో ఐదుగురు అనుమానితులను గుర్తించామని వెల్లడించారు. త్వరలోనే ఈ కేసును ఛేదిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## బీరూట్ పై మరోసారి ఇజ్రాయెల్ దాడి..

- మొదటి పేజీ తరువాయి
అక్టోబర్ 2023 నుంచి గాజాపై ఇజ్రాయెల్ దాడుల్లో 41వేల 870 మంది పాలస్తీనియన్లు చనిపోయారు. అక్టోబర్ 7న హమాస్ చేసిన దాడుల్లో 1139మంది మృతిచెందారు. 200మంది పైగా బందీలుగా పట్టుకుపోయారు.

## ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి

పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, బీజేపీ నేత కిరణ్ కుమార్ రెడ్డి కలిశారు. కిరణ్ కుమార్ రెడ్డి ఇవాళ హైదరాబాదు జూబ్లీహిల్స్ లోని చంద్రబాబు నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు, కిరణ్ కుమార్ రెడ్డి మధ్య దాదాపు అరగంట పాటు సమావేశం జరిగింది. ఇరువురి మధ్య ఏం అంశాలపై చర్చ జరిగిందన్నది తెలియరాలేదు. కిరణ్ కుమార్ రెడ్డి ఇటీవలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా రాజంపేట లోక్ సభ స్థానం నుంచి పోటీ చేశారు. అయితే, వైసీపీ సిట్టింగ్ ఎంపీ మిథున్ రెడ్డి చేతిలో ఆయన ఓటమిపాలయ్యారు.

## ఆ రెండు రాష్ట్రాల్లో బీజేపీకి ఓటమి ఖాయం

- మొదటి పేజీ తరువాయి
డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని... డబుల్ ఇంజిన్ అంటే ద్రవ్యోల్బణం, అవినీతి అని వ్యాఖ్యానించారు. ఇక, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు, దేశంలోని బీజేపీ కూటమి పాలిత 22 రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ హామీ నెరవేర్చితే, తాను బీజేపీ తరఫున ప్రచారం చేస్తానని కేజ్రీవాల్ స్పష్టంచేశారు. మరి తన డిమాండ్ నెరవేర్చేందుకు బీజేపీ సిద్ధంగా ఉందా? అని సవాల్ విసిరారు.

## విశాఖ ఉక్కు ముఖ్యమా.. బీజేపీతో పొత్తు ముఖ్యమా.. తేల్చుకోండి చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి
వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ప్రస్తావిస్తూ.. విశాఖ ఉక్కు ముఖ్యమా.. బీజేపీతో పొత్తు ముఖ్యమా తేల్చుకోండి అంటూ.. సీఎం చంద్రబాబుకు సవాల్ విసిరారు షర్మిల.
వైజాగ్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం ప్రతిపక్ష నేతగా 2021లో చంద్రబాబు సంతకం చేసి ఇచ్చిన లేఖను ఆయనకు పంపారు షర్మిల. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటానని.. అవసరమైతే తమ పార్టీ ఎమ్మెల్యేలంతా రాజీనామాలు కూడా చేస్తారంటూ అప్పట్లో ఈ లేఖలో పేర్కొన్న విషయాన్ని చంద్రబాబుకు
గుర్తు చేశారు షర్మిల. మాట మీద నిలబడే తత్వం ఉంటే, అప్పట్లో ఇచ్చిన ఈ లేఖకు విలువ ఉంటే ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలను నిలదీయాలంటూ డిమాండ్ చేశారు షర్మిల.

## ఈ ప్రభుత్వంలో నాకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉంది

- మొదటి పేజీ తరువాయి
అందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించానని వెల్లడించారు. ఎంతగానో సహకరిస్తున్న ఏపీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, ఈ ప్రభుత్వంలో తనకు న్యాయం జరుగుతుం దన్న నమ్మకం ఉందని జెత్వానీ స్పష్టం చేశారు. కాగా, ఇటీవలి వరకు ఎంతో భయాందోళనలతో, ముఖానికి మాస్కుతో కనిపించిన కాదంబరి జెత్వానీ... ఇవాళ మాత్రం మాస్కు తీసేసి, ఎంతో ఆత్మవిశ్వాసంతో, నిబ్బరంగా కనిపించారు. మీడియాతో ఎంతో ఉల్లాసంగా మాట్లాడారు.

## పుంగనూరులో చిన్నారి హత్య కేసును ఛేదించిన పోలీసులు

- మొదటి పేజీ తరువాయి
ఊపిరి ఆడకుండా చేసి చంపేసింది. అనంతరం మృతదేహాన్ని బైక్ పై తీసుకెళ్లి, సమ్మర్ స్టోరేజి ట్యాంకులో పడేశారు. చిన్నారి మృతదేహంపై ఎలాంటి గాయాలు లేవని... ఆమెను ముక్కు, నోరు మూసి హత్య చేశారని పోలీసులు వివరించారు. జిల్లా కలెక్టర్ సుమీత్ స్పందిస్తూ... కానీ కొన్ని చానళ్లు బాలిక మృతిపై అసత్య ప్రచారం చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకుముందు, హోంమంత్రి అనిత స్పందిస్తూ... చిన్నారి బాలికపై అత్యాచారం జరగలేదని స్పష్టం చేశారు.

## రేణిగుంట విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

- మొదటి పేజీ తరువాయి
సీఐఎస్ఎఫ్ క్రైం ఇంటెలిజెన్స్ విభాగం ఎస్సై నాగరాజు ఏర్పేడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది.
కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఈమెయిల్ ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నారు. మరోవైపు, బాంబు బెదిరింపు నేపథ్యంలో విమానాశ్రయంలో భద్రతను మరింత పటిష్ఠం చేశారు.

## నిహారిక 'కమిటీ కుర్రోళ్లు' చిత్రానికి అవార్డు

మెగా డాటర్ కొణిదెల నిహారిక సమర్పణలో వచ్చిన చిత్రం కమిటీ కుర్రోళ్లు. చిన్న చిత్రమే అయినా విమర్శకుల ప్రశంసలు అందుకోవడంతో పాటు, అవార్డులను సైతం కొల్లగొడుతోంది. తాజాగా ఈ చిత్రానికి మాస్టర్ పీస్ ఆఫ్ తెలుగు సినిమా-2024 అవార్డు లభించింది. దాదాసాహెబ్ ఫాల్కే ఎంఎస్కే ట్రస్ట్ అవార్డుల కార్యక్రమంలో కమిటీ కుర్రోళు చిత్రానికి అవార్డు అందించారు. 11 మంది కొత్త హీరోలతో, నలుగురు హీరోయిన్లతో యదు వంశీ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం కమిటీ కుర్రోళ్లు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్ఎల్ పీ, శ్రీరాధా దామోదర స్టూడియోస్ బ్యానర్లపై ఈ చిత్రం నిర్మాణం జరుపుకుంది. ఆగస్టు 9న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంది.

## చెన్నై మెరీనా బీచ్ లో తొక్కిసలాట... నలుగురి మృతి

**చెన్నై మెరీనా బీచ్ లో నేడు ఎయిర్ షో**

**వేలాదిగా తరలివచ్చిన సందర్శకులు**

**విపరీతమైన రద్దీ కారణంగా తొక్కిసలాట**



చెన్నై నగరంలోని ప్రఖ్యాత మెరీనా బీచ్ లో విషాదం చోటుచేసుకుంది. ఇవాళ మెరీనా బీచ్ లో ఎయిర్ షో నిర్వహించగా, ఈ ప్రదర్శన తిలకించేందుకు వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. దాంతో తొక్కిసలాట చోటుచేసుకోగా, నలుగురు మృతి చెందారు. పలువురు గాయపడగా, వారిని చెన్నైలోని వివిధ ఆసుపత్రులకు తరలించారు. రద్దీ ఎక్కువగా ఉండడం, వాతావరణంలో అధికవేడిమి, ఉక్కపోత కారణంగా సందర్శకుల్లో కొందరు సొమ్మసిల్లి పడిపోయారు. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగినట్టు తెలుస్తోంది.

## ఉద్యోగాల జాతరకు తెరలేపుతున్న ఎస్ బీఐ

**10 వేల ఉద్యోగాల భర్తీకి సిద్ధమవుతున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**త్వరలో నోటిఫికేషన్**

**కొత్తగా 600 బ్రాంచిలు ఏర్పాటు చేస్తున్నామన్న ఎస్ బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి**

ప్రభుత్వ రంగ బ్యాంకు ఎస్ బీఐ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) ఉద్యోగాల జాతరకు సన్నాహాలు చేస్తోంది. త్వరలోనే 10 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఎస్ బీఐ ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 600 బ్రాంచిలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.
దీనిపై ఎస్ బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి స్పందించారు. ఈ ఏడాది మార్చి నాటికి దేశంలో 22,542 ఎస్ బీఐ బ్రాంచిలు ఉన్నాయని, ఇప్పుడు మరో 600 బ్రాంచిలు కొత్తగా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.
మార్చి నాటికి 2.32 లక్షల మంది సిబ్బంది పనిచేస్తున్నారని... తాజాగా మరో 10 వేల ఉద్యోగుల అవసరం ఉందని చల్లా శ్రీనివాసులు తెలిపారు.

# తగ్గేదేలే అంటున్న నాగార్జున.. వెనకుండి నడిపిస్తున్నదెవరు..?





**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మంత్రి కొండా సురేఖ, సినీనటుడు నాగార్జున మధ్య నెలకొన్న వివాదం చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. అటు రాజకీయపరంగానూ ప్రకంపనలు సృష్టించింది. ఇక.. సురేఖ వ్యాఖ్యలను ఖండిస్తూ సినీలోకం అంతా ఏకమైంది. ఎక్కడికక్కడ వాళ్లు వీళ్లు అనే తేడా లేకుండా అందరూ ముక్తకంఠంతో తప్పుబట్టారు. ఈ విషయంలో కింగ్ నాగార్జున, ఆయన ఫ్యామిలీ కూడా అంతే సీరియస్‌గా ఉంది. నాగార్జున కూడా ఎక్కడా తగ్గడం లేదు. సురేఖపై ఇంకా ఆయన అదే ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. సురేఖ క్షమాపణలు కోరినప్పటికీ.. పీసీసీ చీఫ్ అప్పీల్ చేసినప్పటికీ వాటిని లెక్క చేయడం లేదని సమాచారం. సురేఖ నాగచైతన్య–సమంతల విడాకులపై చేసిన వ్యాఖ్యలను వారి మనోభావాలను దెబ్బతీశాయి. దాంతో ఇప్పటికే నాగార్జున సురేఖ పై క్రిమినల్ కేసు పెట్టడమే కాకుండా పరువునష్టం దావా కూడా వేశారు. అయితే.. నాగార్జున ఇంత కోపం వెనుక 'ఎన్' కన్వెన్షన్ కూల్చివేత కూడా ఉన్నట్లుగా తెలుస్తోంది. అందుకే.. ఆయన ఈ ఇష్యూని ఇంత సీరియస్‌గా తీసుకున్నారని టాక్ నడుస్తోంది. %ూశ్రీంశీ =ఝుం% – పెన్సిల్వేనియా ప్రచార సభలో ట్రంప్ పై ఎలాన్ మస్క్ సెన్సేషనల్ కామెంట్స్.. ఏకపక్షంగా వ్యవహరించి తన ఎన్ కన్వెన్షన్ కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేచిందన్న కోపం నాగార్జునలో మొదటి నుంచి ఉంది. తాను ఆక్రమించి నిర్మించలేదని చెప్పినప్పటికీ ప్రభుత్వం వినకుండా నేలమట్టం చేసిందని ఆయన వాదన. దాంతో.. ప్రభుత్వంలో ఉన్న మంత్రి ఒక్కసారిగా ఆయన గురించి తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో దొరికిందే చాన్స్ అన్నట్లుగా నాగార్జున వ్యవహరిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఎన్ కన్వెన్షన్ ద్వారా జరిగిన నష్టాన్ని.. సురేఖ వ్యాఖ్యలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేయాలనే దృఢ నిశ్చయంతో ఉన్నారట. %ూశ్రీంశీ =ఝుం% – ప్రతిపక్షాలకు రేవంత్ బంపర్ ఆఫర్.. మూసీ బాధితుల కోసం కమిటీ.. అందుకే.. నాగార్జున ఎవరు చెప్పిన కూడా వినడం లేదని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే సురేఖ పదే పదే క్షమాపణలు చెప్పినప్పటికీ ఆయన ప్రభుత్వాన్ని వదలకూడదనే నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది. దానికితోడు అమల కూడా కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీతో ఇదే విషయమై చర్చించినట్లు సమాచారం. మరోవైపు.. ఇప్పటికే కొండా సురేఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలన్న వాదన కూడా వినిపిస్తోంది. వీటన్నింటి నేపథ్యంలో ఈ గొడవకు చెక్ పెట్టేందుకు అధిష్టానం కూడా సురేఖను రాజీనామా చేయాల్సిందిగా కోరినట్లు ప్రచారం జరుగుతోంది. సురేఖ వ్యాఖ్యలను ఆయుధంగా చేసుకొని రేవంత్ రెడ్డి కక్షసాధింపు చర్య చేపట్టాలని నాగార్జున అనుకుంటున్నప్పటికీ.. దాని వెనుక ఎవరెవరు ఉన్నారనే చర్చ పొలిటికల్ సర్కిల్‌లో నడుస్తోంది.

# బీజేపీ చీఫ్ నడ్డా ప్లేస్ లో ఆరెస్సెస్ మనిషి ?



**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి మార్గదర్శిగా మాతృ సంస్థగా ఆరెస్సెస్ ని చెబుతారు. ఆరెస్సెస్ కి ఎన్నో అనుబంధాలు ఉన్నాయి. వాటిని అన్నింటినీ సంఘ్ పరివార్ గా పిలుస్తారు. అందులో రాజకీయ అంగంగా బీజేపీ ఉంది. అయితే ప్రస్తుతం బీజేపీ పెద్దలకు ఆరెస్సెస్ కి మధ్య గ్యాప్ ఉందా అన్న చర్చ కూడా సాగుతోంది. దేశంలో కుల గణన చేపట్టాలని ఆరెస్సెస్ కూడా కోరుతోంది. ఈ నినాదాన్ని డిమాండ్ గా చేసి బడుగు అణగారిన వర్గాలలో మద్దతుని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ సంపాదిస్తున్నారు. ఆయా వర్గాలలో ఆయాచితంగా ఆయనకు అనుకూలత రావడానికి బీజేపీ పెద్దల సాచివేత ధోరణి కారణం అని కూడా ఆరెస్సెస్ భావిస్తోంది. దీని వలన బీజేపీకి ఇబ్బందులు వస్తాయని కూడా ఊహిస్తోంది. కుల గణన డిమాండ్ వల్ల దేశంలోని అత్యధికులు కాంగ్రెస్ వైపు మళ్ళుతారని కూడా ఆరెస్సెస్ అంచనా కడుతోంది. మరో వైపు కుల గణన చేపడితే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కూడా ఇటీవల కేరళలో జరిగిన ఆరెస్సెస్ సమావేశంలో పెద్దలు గట్టిగానే స్పష్టత ఇచ్చారు. ఇక ఆరెస్సెస్ బీజేపీని సంస్కరించాలని చూస్తోంది అంటున్నారు. బీజేపీ బలపడాలి అంటే పటిష్టమైన నాయకత్వం అవసరం అని భావిస్తోంది. జేపీ నడ్డా ప్రస్తుతం జాతీయ అధ్యక్షుడిగా ఉన్నారు ఆయనను నాలుగు నెలల క్రితం కేంద్ర మంత్రి మండలిలోకి తీసుకున్నారు. అయినా ఆయననే బీజేపీ చీఫ్ గా కొనసాగిస్తున్నారు. %ూశ్రీంశీ =ఝుం% – తగ్గేదేలే అంటున్న నాగార్జున.. వెనకుండి నడిపిస్తున్నదెవరు..? అయితే నడ్డా ప్లేస్ లో ఆరెస్సెస్ భావజాలం ఉన్న వారిని తెచ్చి పెట్టాలని సంఘ్ పెద్దలు భావిస్తున్నారు అని అంటున్నారు. అయితే బీజేపీ పెద్దలు మాత్రం తమ మాట వినే మరో వ్యక్తికి ఆ చాన్స్ ఇవ్వాలని అనుకుంటున్నారు అని ప్రచారం సాగుతోంది. దాంతోనే నడ్డా స్థానంలో కొత్తవారిని ఎంపిక చేసే కార్యక్రమం అలా వాయిదా పడుతోంది అని అంటున్నారు. ఇక బీజేపీ గ్రాస్ రూట్ లెవెల్ నుంచి గట్టిగా పునరుత్తేజం పొందాలని వ్యక్తి పూజ మోడీ ఇమేజ్ తో ఇన్నాళ్ళూ పార్టీ నెట్టుకుని వచ్చినా సమిష్టి నాయకత్వమే బీజేపీకి ఎప్పటికీ బలం అన్నది ఆరెస్సెస్ మాటగా ఉంది. %ూశ్రీంశీ =ఝుం% – ప్రతిపక్షాలకు రేవంత్ బంపర్ ఆఫర్.. మూసీ బాధితుల కోసం కమిటీ.. సిద్ధాంత పునాది మీద నిర్మాణం అయిన బీజేపీలో వ్యక్తులకు ఎపుడూ ప్రాధాన్యత ఉండదు. కానీ గడచిన కొద్ది సంవత్సరాలలో మాత్రం అలా పరిస్థితి లేదు దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా మోడీ కాలికి బలపం కట్టుకుని తిరుగుతున్నారు. అలా గెలిచినవీ ఉన్నాయి. గెలవనివీ ఉన్నాయి. మోడీ ఇమేజ్ బాగున్న రోజులలో ఆయన వల్ల పార్టీకి ఓట్లు సీట్లు వచ్చి కమలం వికసించేది. అయితే అన్నింటికీ మోడీ ఉన్నారని రాష్ట్రాల నాయకత్వాలు కూడా నీరసించి పోయాయి. దాంతో మోడీ ఇమేజ్ తగ్గుతోందని సంకేతాలు వస్తున్న వేళ తిరిగి పార్టీని పటిష్టం చేసుకోకపోతే ఇబ్బందులు ఎదురవుతాయని ఆరెస్సెస్ భావిస్తోంది అని అంటున్నారు. అందుకే ఆరెస్సెస్ భావజాలంతో ఉన్న వారికి పూర్తిగా తమ మాట వినే వారికి బీజేపీ పగ్గాలు అప్పగిస్తే రేపటి రోజున మళ్లీ బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుందని భావిస్తోంది. అదే విధంగా బీజేపీలో పూర్తి మార్పులు సంస్థాగతంగా జరగాలని కోరుకుంటోంది. మరి బీజేపీలో ఈ మార్పులు ఎపుడు జరుగుతాయి అన్నది చూడాల్సి ఉంది. ఏది ఏమైనా వివిధ రాష్ట్రాలలో ఎన్నికలలో వచ్చిన ఫలితాల తరువాత అయినా ఆరెస్సెస్ సీరియస్ గా బీజేపీ వైపు చూస్తుందని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# రిజర్వేషన్లపై రాహుల్ గాంధీ.. మహారాష్ట్ర పోరుకు ముందస్తు స్కెచ్..




**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ అగ్రనేత.. లోక్సభ ఎంపీ రాహుల్ గాంధీ.. శనివారం నాడు మహారాష్ట్రలోని కోల్హాపూర్ లో పర్యటించారు. ఈ నేపథ్యంగా అక్కడ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన 'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్' లో మాట్లాడిన రాహుల్ గాంధీ.. రిజర్వేషన్ల అంశం ప్రస్తావించారు. రిజర్వేషన్లపై 50% పరిమితిని తొలగించాలని.. తద్వారా రాజ్యాంగ పరిరక్షణ సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాదు ఈ మేరకు పార్లమెంట్లో బిల్లు ఆమోదానికి కూడా ఇండియా కూటమి చర్యలు చేపట్టబోతున్నట్లు స్పష్టం చేశారు. అంతులేని విధ్వంసం రాజ్యాంగం ప్రజలను రక్షించడానికి ఉంది.. అంతేకానీ భయభ్రాంతులను చేయడానికి కాదు. రాజ్యాంగాన్ని, వ్యవస్థని నాశనం చేసి .. శివాజీకి క్షమాపణలు చెప్పడం వల్ల ఎవరికి ఎలాంటి ప్రయోజనం చేకూరదు అంటూ మోడీ పై విమర్శలు కురిపించారు. మహారాష్ట్రలోని సింధ్‌దుర్గ్‌లో ఇటీవల ఛత్రపతి భారీ విగ్రహం కూలిన ఘటనకు మోడీ క్షమాపణలు చెప్పిన విషయాన్ని మరొకసారి రాహుల్ గాంధీ ప్రస్తావించారు. అంతేకాదు రాజ్యాంగ ప్రతిని చూపించి.. నిజంగా ఇది శివాజీ ఆలోచనలకు నిదర్శనమైన అంటూ ప్రశ్నించారు. %ూశ్రీంశీ =ఝుం% – పెన్సిల్వేనియా ప్రచార సభలో ట్రంప్ పై ఎలాన్ మస్క్ సెన్సేషనల్ కామెంట్స్.. కుల గణన ద్వారా ప్రతి కులంలో ఎంతమంది ఉన్నారు.. దేశ ఆర్థిక వ్యవస్థ పై వారికి ఎంతవరకు నియంత్రణ ఉంది అనే విషయాన్ని తెలుసుకోవలసిన అవసరం ఇప్పటి ప్రభుత్వానికి ఎంతో ఉందని చెప్పారు. అంతేకాదు ప్రస్తుతం ఉన్న 90 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను.. ముగ్గురు ఓబీసీలు, ముగ్గురు ఎస్టీలు, ఒక్క ఆదివాసి మాత్రమే ఉన్నారని.. అయితే జనాభా లెక్కల ప్రకారం ఓబీసీలు కనీసం 50% ఉండగా, దళితుల 15%, ఆదివాసీలు 8 శాతం ఉన్నారని పేర్కొన్నారు. దేశంలో సమానత్వం, సమైక్యత పెంపొందించే చత్రపతి సిద్ధాంతం ఇప్పుడు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంగా వారు నిర్మించిన శివాజీ విగ్రహం కొద్ది రోజులలోనే కూలిపోవడం.. వారి ఉద్దేశాలు సరిగ్గా లేవు అనే విషయానికి సాక్ష్యం అని పేర్కొన్నారు. త్వరలో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ మాట్లాడిన ఈ మాటలు మరింత ఆసక్తికర పోరుకు తెర లేపుతున్నాయి.

# చీరలు పాయె... పైసలూ పాయె.. బతుకమ్మ కానుక ఏదీ రేవంతన్న..?



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు ఉన్న ప్రాధాన్యం అంతాఇంతా కాదు. ఏటా మహిళలంతా బతుకమ్మ పండుగ కోసం ఎదురుచూస్తుంటారు. తొమ్మిది రోజులపాటు అంతా ఒకదగ్గర చేరి ఆడిపాడుతుంటారు. ఇప్పటికే రాష్ట్రమంతటా బతుకమ్మ ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మరో నాలుగు రోజుల్లో సద్దుల బతుకమ్మను కూడా జరుపుకోబోతున్నారు. ఈ క్రమంలో రేవంత్ సర్కార్‌పై మహిళల్లో ఒకింత చర్చ నడుస్తోంది. ఏటా బతుకమ్మ పండుగ వస్తోందంటే ప్రభుత్వం తరఫున రేషన్ కార్డులు కలిగిన మహిళలకు చీరలు పంపిణీ చేసేవారు. ఒక్కో మహిళకు ఒక్కో చీరను అందించేవారు. అలా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు నుంచి ఇస్తున్నారు. అంటే పదేళ్లుగా మహిళలకు చీరలు అందిస్తున్నారు. ఆడబిడ్డకు బతుకమ్మ కానుక అంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చీరలను అందించింది. ఏటా బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభంలోనే మహిళలకు చీరలు అందేలా చర్యలు తీసుకునే వారు. %ూశ్రీంశీ =ఝుం% – పెన్సిల్వేనియా ప్రచార సభలో ట్రంప్ పై ఎలాన్ మస్క్ సెన్సేషనల్ కామెంట్స్.. అయితే.. పదేళ్ల తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. వచ్చినప్పటి నుంచి ఆయా స్కీములను అమలు చేస్తున్నప్పటికీ బతుకమ్మ చీరలను పక్కన పెట్టేశారు. గత ప్రభుత్వం హయాంలో చీరల పథకంలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా సందర్భాల్లో ఆరోపించారు. వాటికి సంబంధించి విచారణ సైతం కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. దాంతో ఈ ఏడాది నేతన్నలకు బతుకమ్మ చీరల కాంట్రాక్ట్ ఇవ్వలేదు. నేతన్నలు కూడా బతుకమ్మ చీరలను తయారుచేయలేదు. %ూశ్రీంశీ =ఝుం% – తగ్గేదేలే అంటున్న నాగార్జున.. వెనకుండి నడిపిస్తున్నదెవరు..? కట్ చేస్తే.. ఈ ఏడాది బతుకమ్మ చీరలకు బదులు ఒక్కో మహిళకు రూ.500 చొప్పున ప్రభుత్వం తరఫున ఇస్తారని ప్రచారం జరిగింది. రాష్ట్ర మహిళలు కూడా అలానే భావించారు. చీరలు ఇవ్వకపోయినప్పటికీ.. డబ్బులు ఇస్తున్నారని తెలియడంతో కాస్త సంతోష పడ్డారు. కానీ.. పండుగ ముగిసేందుకు సమయం దగ్గర పడుతున్నపటికీ ఇంతవరకు రేవంత్ సర్కార్ నుంచి బతుకమ్మ కానుక ప్రస్తావన రావడం లేదు. దీంతో ప్రభుత్వం నుంచి చీరలు లేకుండా.. పైసలు లేకుండా బతుకమ్మను జరుపుకోవాల్సి వస్తోందనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

# తెలంగాణకు అలర్ట్: రానున్న మూడు రోజుల పాటు వర్షాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం కీలక సూచనలు జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తన ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ద్రోణి ప్రభావంతో ఇవాళ (అక్టోబర్ 6) తెలంగాణలో క్రింది స్థాయి గాలులు ప్రధానంగా తూర్పు, ఈశాన్య దిశల నుండి వీస్తాయని పేర్కొంది. పశ్చిమ –మధ్య బంగాళాఖాతంలో ఉత్తర తమిళనాడు, –దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం వద్ద ఆవర్తన ద్రోణి కేంద్రీకృతమై ఉన్నదని.. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లోనూ అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇదిలా ఉండగా.. తెలంగాణలో వాతావరణంలో అనుహ్య మార్పులు చోటు చేసుకుంటుంటున్నాయి. అప్పటి వరకు సూర్యుడు ప్రతాపం చూపిస్తుండగా.. నిమిషాల్లోనే వెదర్ ఛేంజ్ అయ్యి భారీ వర్షం కురుస్తోంది.(అక్టోబర్ 6) హైదరాబాద్ లో ఇదే పరిస్థితి రిపీట్ అయ్యింది. ఉదయం నుండి ఎండ దంచి కొట్టగా.. మధ్యాహ్నానికి వాతావరణం మారిపోయింది. ఒక్కసారిగా వెదర్ కూల్ కావడంతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఈ అనూహ్య వాతావరణ మార్పులతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నైరుతి రుతుపవనాల తిరోగమనంతో పాటు.. రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యం వల్ల వాతావరణం ఇలాంటి మార్పులు సంభవిస్తున్నాయని వాతావరణవేత్తలు పేర్కొంటున్నారు.

# అప్పుడు యూఎస్..ఇప్పుడు యూకే.. విదేశాల్లో అమూల్ పాలు




**హైదరాబాద్ పెన్ పవర్:** అమూల్..గుజరాత్ పాలఉత్పత్తి సంస్థ తన ప్రాడక్టులను ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఇటీవల అమెరికాలో అమూల్ బ్రాంచ్ లను ప్రారంభించింది. తాజాగా యూ రోపియన్ మార్కెట్లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. గుజరాత్ కో ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ సంస్థ అమూల్ ఇటీవల USలో తన ఉత్పత్తుల అమ్మకాన్ని ప్రారంభించినంది. అక్కడ బిజినెస్ సక్సెస్ కావడంతో ఇప్పుడు యూకె మార్కెట్లోకి ప్రమేశించేందుకు సిద్ధంగా ఉందని GCMMF మేనేజింగ్ డైరెక్టర్ జయేన్ మెహతా చెప్పారు.

భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తిదారుగా ఉంది. రాబోయే రోజుల్లో ప్రపంచంలో మొత్తం పాలలో మూడింట ఒక పాలను ఉత్పత్తి చేసేందు కు సిద్ధంగా ఉందని మెహతా చెప్పారు. పాడి పరిశ్రమ కేవలం వ్యాపారమే కాదు.. గ్రామీణ భారతానికి ఇది జీవనాధారం అని అన్నారు. యూఎస్ లో ఇటీవల ప్రారంభించిన అమూల్ పాల బిజినెస్ విజయవంతమైంది.మొదటిసారి యూరోపియన్ మార్కెట్లో ప్రవేశించేందుకు సిద్ధంగా ఉన్నాని మెహతా చెప్పారు. ప్రొటీన్ రిచ్, ఆర్గనిక్,కెమికల్ ఫ్రీ ఉత్పత్తును అందించేందుకు అమూల్ సంస్థ దృష్టి పెట్టిందన్నారు.

అమూల్ సంస్థ ప్రతి రోజులు 310లక్షల లీటర్లపాలను సేకరిస్తుంది. భారత దేశం అంతటా 107 డైరీ ప్లాంట్లు ఉన్నాయి. 50కి పైగా ఉత్పత్తులతో ఏటా 22బిలియన్ ప్యాక్ లు అమ్ముడవుతున్నాయి. అమూల్ 80వేల కోట్ల టర్నోవర్ కలిగి ఉంది. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా బలమైన డెయిరీ, ఫుడ్ బ్రాండ్ గా ర్యాంక్ ను పొందింది. అమూల్ లో 36 లక్షల మంది రైతులు భాగస్వాములుగా ఉన్నారు. డాక్టర్ వర్గీయస్ కురియన్ ఏర్పాటు చేసిన ఈ సంస్థ.. డెయిరీ, ఫుడ్ బ్రాండ్ అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తిదారుగా నిలి చింది.

# మార్పు మొదలు.. హర్యానా ఎగ్జిట్ పోల్స్‌పై వినేష్ ఫొగట్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** హర్యానా ఎగ్జిట్ పోల్స్‌పై ప్రముఖ రెజ్లర్, కాంగ్రెస్ నేత వినేష్ ఫొగట్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. శనివారం (2024, అక్టోబర్ 5) వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ పై వినేష్ మీడియాతో మాట్లాడుతూ.. ఇది హర్యానా ప్రజలకు చాలా సంతోషకరమైన రోజని అన్నారు. ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొని బీజేపీని గద్దె దించడంలో పాలుపంచుకుని.. హర్యానా వెతుకుతున్న మార్పును పదేళ్ల తర్వాత తీసుకువచ్చారని పేర్కొన్నారు.గత 10 సంవత్సరాలుగా హర్యానా ప్రజలు అనుభవించిన ఫలితమే ఇదన్నారు. కాగా, ఇటీవల పారిస్ వేదికగా జరిగిన ఒలింపిక్స్‌లో అద్భుత ప్రదర్శనతో ఫైనల్ చేరిన వినేష్ ఫొగట్.. 100 గ్రాముల ఓవర్ వెయిట్ కారణంగా టోర్నీ నుండి నిష్క్రమించిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల అనంతరం రెజ్లింగ్‌కు గుడ్ బై చెప్పిన వినేష్.. పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి సెకండ్స్ ఇన్సింగ్ ప్రారంభించారు.హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ముందుకు కాంగ్రెస్ లో జాయిన్ అయ్యారు. జులనా అసెంబ్లీ నుండి బరిలోకి దిగి అదృష్టం పరీక్షించుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిచి వినేష్ ఫొగట్ అసెంబ్లీలో అడుగు పెడతారా లేదా అనేది తెలియాలంటే హర్యానా ఎన్నికల కౌంటింగ్ అక్టోబర్ 8వ తేదీ వరకు ఆగాల్సిందే. ఇక, శనివారం (2024, అక్టోబర్ 6) వెలువడిన మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ ఈ సారి హర్యానాలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతోందని స్పష్టం చేశాయి. హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు గానూ ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ (46 సీట్లు) కాంగ్రెస్ పార్టీ సునాయసంగా సాధిస్తోందని మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీకి ఈసారి భంగపాటు తప్పదని ఎగ్జిట్ పోల్స్ తేల్చి చెప్పాయి. మరీ హర్యానాలో ఏ పార్టీ అధికారం కైవసం చేసుకుంటుందో తెలియాలంటే 8వ తేదీ వరకు వెయిట్ చేయాల్సిందే.

# ఐపీఎల్‌లో కెప్టెన్‌గా వ్యవహరిస్తారా?.. సూర్యకుమార్ యాదవ్ సమాధానం ఇదే

ఇబ్బందికరమైన పరిస్థితిని కలగజేస్తున్నారంటూ నవ్వుతూ సూర్య సమాధానం

ఏం జరుగుతుందో చూద్దామంటూ వ్యాఖ్య

బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్ ఆరంభానికి ముందు మీడియాతో మాట్లాడిన సూర్య కుమార్ యాదవ్




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా టీ20 కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ తన క్రికెట్ కెరీర్‌ను ఆస్వాదిస్తున్నాడు. ఐపీఎల్ విషయానికి వస్తే ముంబై ఇండియన్స్ స్టార్ ప్లేయర్‌గా చాలా కాలంగా కొనసాగుతున్నాడు. గత ఐపీఎల్ సీజన్‌లో కెప్టెన్‌గా రోహిత్ శర్మను పక్కన పెట్టడం, ఆ స్థానంలో హార్దిక్ పాండ్యాను నియమించిన పరిణామాల నేపథ్యంలో.. వచ్చే సీజన్‌లో సూర్య మరింత కీలక ఆటగాడిగా మారబోతున్నాడని విశ్లేషణలు ఊపందుకున్నాయి. మరోవైపు ఐపీఎల్ మెగా వేలం కూడా జరగబోతోంది. ఈ నేపథ్యంలో ఐపీఎల్‌లో కూడా నాయకత్వం వహించే ఉద్దేశం ఏమైనా ఉందా? అని సూర్యను మీడియా ప్రశ్నించగా ఆసక్తికరమైన సమాధానం ఇచ్చాడు.ఇబ్బందికరమైన పరిస్థితిని కలగజేస్తున్నారంటూ నవ్వుతూ సూర్య సమాధానం ఇచ్చాడు. ప్రస్తుతం భారత కెప్టెన్‌గా ఆనందంగా ఉన్నానని చెప్పాడు. “ముంబై ఇండియన్స్ జట్టులో రోహిత్ భాయ్ కెప్టెన్సీలో ఆడుతున్నప్పుడు నాకు తోచిన సలహాలు ఇచ్చేవాడిని. భారత జట్టుగా కెప్టెన్సీ విషయంలో సంతోషంగా ఉన్నాను. శ్రీలంకతో పాటు గతంలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లపై కూడా కెప్టెన్‌గా వ్యవహరించాను. జట్టును ఎలా ముందుకు తీసుకెళ్లాలో ఇతర కెప్టెన్ల నుంచి నేర్చుకున్నాను.

ఏం జరుగుతుందో చూద్దాం” అని సూర్య సమాధానం ఇచ్చాడు. బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్ ఆరంభం కానున్న నేపథ్యంలో నిన్న (శనివారం) మీడియాతో సూర్య కుమార్ యాదవ్ మాట్లాడాడు. ఈ సందర్భంగా ఆసక్తికరమైన ఈ వ్యాఖ్యలు చేశాడు.కాగా సూర్య కుమార్ యాదవ్ అసలే స్టార్ ప్లేయర్.. ఇక టీమిండియాకు టీ20 కెప్టెన్‌గా కూడా వ్యవహరిస్తుండడంతో అతడు మరింత హాట్ ప్లేయర్‌గా మారాడు. మరి సూర్య విషయంలో ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# ఇంగ్లాండ్‌తో తొలి టెస్ట్.. స్టార్ ప్లేయర్లతో పటిష్టంగా పాకిస్థాన్

**హైదరాబాద్ పెన్ పవర్:** అక్టోబరు 7 నుంచి స్వదేశంలో పాకిస్థాన్ ఇంగ్లండ్‌తో మూడు టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ భాగంగా తొలి టెస్టుకు 15 మంది సభ్యులతో కూడిన జట్టును పాకిస్థాన్ జట్టును మంగళవారం( సెప్టెంబర్ 24) ప్రకటించారు. తాజాగా తొలి టెస్ట్ కోసం ఆదివారం(అక్టోబర్ 6) ప్లేయింగ్ 11 ను ఎంపిక చేశారు. కెప్టెన్ షాన్ మసూద్ ఓపెనింగ్ టెస్ట్ మ్యాచ్ కు ముందు విలేకరుల సమావేశంలో ఆతిథ్య జట్టు లైనప్‌ను ధృవీకరించాడు. అక్టోబర్ 7 న ప్రారంభం కానున్న ఈ మ్యాచ్ కు ముల్తాన్ వేదిక కానుంది.

బంగ్లాదేశ్ తో సిరీస్ లో చివరి టెస్టుకు దూరమైన స్టార్ ఫాస్ట్ బౌలర్లు షహీన్ అఫ్రిది, నజీమ్ షా తిరిగి పాక్ జట్టులో చేరారు. ఆల్ రౌండర్ అమీర్ జమాల్ తొమ్మిది నెలల తర్వాత పాక్ ప్లేయింగ్ 11 లో చోటు సంపాదించాడు. ఈ ఏడాది ఆరంభంలో ఆస్ట్రేలియా పర్యటనలో ఈ ఆల్‌రౌండర్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. బ్యాటింగ్ లో 143పరుగులు చేయడంతో పాటు బౌలింగ్ లో 18 వికెట్లు తీశాడు. అతని రాకతో పాకిస్థాన్ మరింత పటిష్టంగా మారనుంది. ఈ టెస్ట్ కోసం ఇప్పటికే ఇంగ్లాండ్ జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే.




**ఇంగ్లండ్‌తో తొలి టెస్టుకు పాకిస్థాన్ ప్లేయింగ్ ఎలెవన్:**సైమ్ అయూబ్, అబ్దుల్లా షఫీక్, షాన్ మసూద్ (కెప్టెన్), బాబర్ ఆజం, సౌద్ షకీల్, మహ్మద్ రిజ్వాన్ (వికెట్ కీపర్), సల్మాన్ అఘా, షాహీన్ అఫ్రిది, అబ్రార్ అహ్మద్, అమీర్ జమాల్, నసీమ్ షా

# బౌలర్ల దెబ్బకు పాక్ విల విల.. టీమిండియా ముందు స్వల్ప టార్గెట్

**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్ లో భారత మహిళల జట్టు బౌలింగ్ లో అదరగొట్టింది. తొలి మ్యాచ్ లో న్యూజిలాండ్ పై భారీ తేడాతో ఓడిపోయిన మన జట్టు.. దాయాధి పాకిస్థాన్ పై సత్తా చాటింది. బౌలర్లందరూ క్రమశిక్షణతో, సమిష్టిగా బౌలింగ్ చేయడంతో పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 105 పరుగులు మాత్రమే చేయగలిగింది. 28 పరుగులు చేసిన నిదా దార్ టాప్ స్కోరర్ గా నిలిచింది. భారత బౌలర్లలో అరుంధతి రెడ్డి మూడు.. శ్రేయాంక పాటిల్ 2 వికెట్లు పడగొట్టారు. రేణుక ఠాకూర్, దీప్తి శర్మ, ఆశ శోభన లకు తలో వికెట్ లభించింది.




టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్థాన్ కు సరైన ఆరంభం దక్కలేదు. తొలి ఓవర్ చివరి బంతికి రేణుక ఠాకూర్ పాక్ ఓపెనర్ ఫిరోజ్ ను డకౌట్ చేసింది. ఆ తర్వాత క్రీజ్ లోకి వచ్చిన అమీన్, సోహైల్ సింగిల్ డిజిట్ కే పరిమితమయ్యారు. క్రీజ్ లో ఉన్నత సేపు ఇబంది పడ్డ మునీబా అలీ 26 బంతుల్లో 17 పరుగులు చేసి ఔటయింది. పాక్ వరుస విరామాల్లో వికెట్లను కోల్పోతోనే వచ్చింది. సీనియర్ ప్లేయర్ నిదా దార్ భారత బౌలర్లను ప్రతిఘటించడంతో పాకిస్థాన్ 100 పరుగుల స్కోర్ దాటింది. అరూబ్ షా 14 చేసి పర్వాలేదనిపించింది.

ఈ మ్యాచ్ లో భారత్ రన్ రేట్ తో గెలవడం చాలా కీలకం. గ్రూప్ మ్యాచ్ లో భాగంగా తొలి మ్యాచ్ లో న్యూజిలాండ్ పై 58 పరుగుల భారీ తేడాతో ఓడిపోయి పాయింట్ల పట్టికలో చివర్లో నిలిచింది. దీంతో సెమీస్ రేస్ ఆసక్తికరంగా మారింది.

## మృణాల్ ఠాకూర్ యొక్క తాజా ఫ్యాషన్ ఎంపిక



# బిగ్ బాస్ లోకి బోల్డ్ బ్యూటీ.. బాల్ తో ఇప్పుడు అలా!

**హైదరాబాద్ పెన్ పవర్:** కన్నడ బ్యూటీ జ్యోతి రాయ్ తెలుగులో ఎలాంటి ఫ్యాన్ బేస్ దక్కించుకుందో అందరికీ తెలిసిందే. ఒకే ఒక్క సీరియల్ తో వేరే లెవెల్ లో క్రేజ్ సంపాదించుకుంది. గుప్పెడంత మనసు ధారావాహికలో యాక్ట్ చేసి అందరినీ మెప్పించింది. జగతి పాత్రలో అమ్మగా, టీచర్ గా కనిపించి మంచి మార్కులు కొట్టేసింది. సీరియల్ అంతా చీరల్లో ఎంతో పద్ధతిగా కనిపించి ఫిదా చేసింది. ఆ తర్వాత సినిమాలతో పాటు వెబ్ సిరీసుల్లో ఛాన్స్ అందుకుంది. దీంతో గుప్పెడంత సీరియల్ నుంచి బయటకు వచ్చేసింది అమ్మడు. అయితే సీరియల్ లో చీరల్లో పద్ధతిగా కనిపించిన జ్యోతి రాయ్.. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ ఉంటుంది. ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటూ ఫోటోలు పోస్ట్ చేస్తుంటుంది. పొట్టి డ్రెస్సులు, మోడ్రన్ ఔట్ ఫిట్స్ వేసుకుని పిక్స్ దిగుతూ సందడి చేస్తుంటుంది. గ్లామర్ డోస్ ఫుల్ గా పెంచేసి అలరిస్తుంటుంది. కుర్రాళ్ల మతులు పోగుడుతుంటుంది. %ూశ్రీంశీ =ఝుఎ% – కేతిక శర్మ.. కిల్లర్ లుక్స్ కి ఫిదా అవ్వాల్సిందే తాజాగా కొత్త పిక్ షేర్ చేసింది జ్యోతి రాయ్. షార్ట్ జీన్ నిక్కర్, పొట్టి టాప్ తో క్లీవేజ్ షో చేసింది. థైస్ షోతో మైండ్ బ్లాక్ చేసింది. ఆమె బాడీపై ఉన్న టాటూను చూపిస్తూ మాయ చేసింది. తన షైనింగ్ స్కిన్ టోన్ తో అట్రాక్ట్ చేసింది. సింపుల్ మేకప్ తో ఫిదా చేసింది. పక్కన బాల్ పై హ్యాండ్ వేసి ట్రెండీగా కూర్చుని పోజు ఇచ్చింది. ప్రస్తుతం ఈ పిక్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. జ్యోతి రాయ్.. నయా పిక్ సూపర్ గా ఉందని కామెంట్లు పెడుతున్నారు. %ూశ్రీంశీ =ఝుఎ% – గోట్ మూవీ తీసింది వారి కోసమే: డైరెక్టర్ అమ్మడు థైస్ షో, గ్లామర్ స్టన్నింగ్ గా ఉందని చెబుతున్నారు. లైకులు కొడుతూ.. పిక్ ను తెగ వైరల్ చేస్తున్నారు. అందానికి పర్యాయపదమంటూ కొనియాడుతున్నారు. అదే సమయంలో జ్యోతి రాయ్ కు సంబంధించిన ఇంట్రెస్టింగ్ న్యూస్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. అమ్మడు తెలుగు బిగ్ బాస్–8 సీజన్ లోకి వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇస్తుందని చెబుతున్నారు. అందుకు తగ్గ అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని అంటున్నారు. త్వరలోనే ఆమె హౌస్ లోకి వెళ్లనుందని కామెంట్లు పెడుతున్నారు. %ూశ్రీంశీ =ఝుఎ% – పిల్లల్ని కనడానికి భయపడుతున్న తమన్నా అయితే సీజన్ స్టార్టింగ్ నుంచే ఆమె హౌస్ లోకి వెళ్లాల్సిందని.. కానీ కొన్ని కారణాల వల్ల వెళ్లలేదని చెబుతున్నారు. ఇప్పుడు వైల్డ్ కార్డ్ ఎంట్రీకి సిద్ధమవుతోందని అంటున్నారు. హీట్ పుట్టించే పిక్స్ తో నెట్టింట ఎప్పుడూ వైరల్ అయ్యే జ్యోతి రాయ్.. బిగ్ బాస్ హౌస్ లో ఎలాంటి సందడి చేస్తుందోనని కామెంట్లు పెడుతున్నారు. మరి జ్యోతి రాయ్ వైల్డ్ కార్డు ద్వారా బిగ్ బాస్ హౌస్ లోకి ఎప్పుడు ఎంట్రీ ఇస్తుందో.. ఎలా అలరిస్తుందో వేచి చూడాలి.



## షామా సికిందర్ స్టైల్ మిమ్మల్ని మరిన్నింటి కోసం తిరిగి వచ్చేలా చేస్తుంది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com